

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కడియం శ్రీహరి

## రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదు

- సీఎం కేసీఆర్‌కు ఎదురులేదు
- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

లింగాలఘనపురం, నవంబర్ 30 : రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదని, సీఎం కేసీఆర్‌కు ఎదురులేదని స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నెల్లుట్ల, లింగాలఘనపురం గ్రామాలను గురువారం ఆయన సందర్శించి, ఎన్నికల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు మొగ్గు జూపి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే మూడోసారి అధికారంలోకి తీసుకు వస్తున్నారన్నారు. ఓటింగ్ సరళిని గమనిస్తే ఈ విషయం తేటతెల్లమవుతోందన్నారు. పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి, డబ్బాలు సీల్ అయ్యేవరకూ ఉండి పరిశీలించాలన్నారు. జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షకార్యదర్శులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, గవ్వల మల్లేశం, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు ఏదునూరి వీరన్న, విండో అధ్యక్షుడు మల్గ శ్రీశైలం, నాయకులు కారంపురి చంద్రయ్య, కేమిడి యాదగిరి, కేమిడి భిక్షపతి, కేమిడి వెంకటేశ్, లింగాల వెంకటేశ్, వేముల శ్రీనివాస్, బింగి స్వామి, ఎడ్ల రాజు, బోయిని యాదగిరిస్వామి, బెజ్జం చంద్రయ్య, నీలం భిక్షపతి, బెజ్జం అశోక్, కేమిడి వీరస్వామి, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు.

### రాజవరంలో పోలింగ్ కేంద్రాల పరిశీలన..

చిల్పూరు, నవంబర్ 30 : మండలంలోని మల్కాపూర్, రాజవరం, చిన్నపెండ్యా ల, గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను అధి కారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, మారెపల్లి తిరుమలాకృష్ణామోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు లలితాదేవిశ్యామ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడవెల్లి మాధవ రెడ్డి, మండల రైతుబంధు కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, నియోజకవర్గ కోఆర్డినేటర్ పోలేపల్లి రజింత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పాగాల సుధాకర్‌రెడ్డి, నాయకులు గజ్జెల దామోదర్, జగన్నాథం, సమ్మయ్య, ఇల్లందుల సుదర్శన్, వెంటాస్వామి, గ్రామ అధ్యక్షుడు ఇల్లందుల హరిబాబు, ఎండీ యాకూబ్‌పాషా పాల్గొన్నారు. అలాగే మండలంలోని చిన్నపెండ్యాల, నష్కల్, రాజవరం, చిల్పూరులో ఏర్పాటు చేసిన పోలింగ్ బుత్‌లను ఎన్నికల అబ్జర్వర్ ఐఏఎస్ అధికారి రవీశ్ గుప్తా పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ సర్వతికి సూచనలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శేషురెడ్డి పాల్గొన్నారు.

### జీడికల్‌లో ఘనంగా బ్రహ్మోత్సవాలు..

లింగాలఘనపురం, నవంబర్ 30 : జీడికల్ సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఘనంగా గరు డ ధ్వజారోహణం చేశారు. ఆలయంలో క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామి కాగా, జాతరలో ఆటంకాలు తలెత్తకుం డా రక్షణగా ఉండాలంటూ గరుత్మాంతుడిని ఆహ్వానించి, ధ్వజస్తంభానికి గరు డ చిత్రపటాన్ని పూజారులు అధిరోహించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈవో శేషుభారతి, యాజ్ఞీకులు గట్టు శ్రీనివాసాచార్యులు, విజయసారథి, అర్చకులు భార్గవాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, ఆచార్య వర్చిశ్, బుచ్చయ్య శర్మ, సిబ్బంది రాములు పాల్గొన్నారు.



ధ్వజారోహహణ చేస్తున్న పూజారులు

### స్టేషన్‌ఘన్‌పూర్‌లో 86.03 శాతం పోలింగ్..

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 30 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజవకవర్గంలో మొత్తం 2,49,155 మంది ఓటర్లు ఉండగా, గురువారం అసెంబ్లీ ఎన్నికల్లో 86.03 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తి తెలిపారు. నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల్లో మధ్యాహ్నం ఒకటి వరకు 42 శాతం, 3 గంటల వరకు 62.40 శాతం, సాయంత్రం 5 గంటల వరకు 76.25 శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం తర్వాత ఓటింగ్ పుంజుకుంది. కాగా, పోలింగ్ ముగిసే వరకు 86.03 శాతం నమోదైనట్లు ఆయన తెలిపారు.

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల, రాజవరం, పల్లగుట్ట, చి ల్పూరు, నష్కల్, వంగాలపల్లి, కొండాపూర్, లింగంపల్లి, శ్రీపతిపల్లిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం ఓటర్లు 35,884 గాను 28,116 ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు.



స్టేషన్‌ఘన్‌పూర్ : మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు



రఘునాథపల్లి : ఓటు వేసేందుకు క్యూలైన్లో ఓటర్లు



లింగాలఘనపురం : నాగారం పోలింగ్ కేంద్రంలో..

# ముగిసిన పోలింగ్..

- కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు
- ఓటు వేసేందుకు ఉత్సాహం చూపిన యువత
- ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు
- పోలింగ్ సరళిని పరిశీలించిన బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



జఫర్‌గఢ్ : తీగారంలో బారులు తీరిన మహిళా ఓటర్లు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 30 : గురువారం నిర్వహించిన సాదారణ అసెంబ్లీ ఎన్నికలు అధికారులతో పాటు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 5.30 నుంచి 6 గంటల వరకు పోలింగ్ సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహించారు. ఉదయం ఏడు గంటల నుంచి ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించగా, స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని 114, 117, రాఘవాపూర్ గ్రామంలో 147, 148, తాటికొండ గ్రామంలోని 62 పోలింగ్ బూత్‌లో కొద్ది సేపు ఈవీఎంలు మొరాయించాయి. డివిజన్ కేంద్రంలోని 119 పోలింగ్ బూత్‌లో ఎమ్మెల్యే రాజయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని రాఘవాపూర్ గ్రామంతో పాటు డివిజన్ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉన్న 118 పోలింగ్ బూత్‌లో ఎన్ని కల సరళిని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరిశీలించారు. మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ మినహా ఏ ఇతర పార్టీల నాయకులు కనిపించలేదు. వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారిని పోలింగ్ కేంద్రానికి తరలించేందుకు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులు ఆటోలను ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్ వరకు వీల్ చైర్ సహకారంతో వారిని తరలించి ఓటు వేయించారు. నియోజకవర్గంలో మధ్యాహ్నం వరకు మధ్యాహ్నం ఒకటి వరకు 42 శాతం, 3 గంటల వరకు 62.40 శాతం, సాయంత్రం 5 గంటల వరకు 76.25 శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం తర్వాత ఓటింగ్ పుంజుకుంది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు బాలింతలతో పాటు, వృద్ధులు సైతం ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సమస్యాత్మక గ్రామాలైన స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, చాగల్లు, ఇప్పగూడం, తాటికొండ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, పోలింగ్ సరళిని ఎన్నికల అబ్జర్వర్లు తులేశ్వర్ ప్రసాద్, సుజిత్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యం శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేశారు. అమెరికాలో ఉంటున్న మండల కేంద్రానికి చెందిన శ్రావ్య, సృతి అనే ఇద్దరు యువతులు, తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన బెలిదె ధనుశ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్‌లో విద్యుత్ సరఫరా సమస్య లేకుండా ముందస్తు చర్యగా పోలింగ్ కేంద్రాల సమీపంలోని డీటీఆర్ వద్ద విద్యుత్ శాఖ అధికారులు లైన్‌మెన్లు, జూనియర్ లైన్‌మెన్లు ఏర్పాటు చేసి ఏఈలు శివకుమార్, చంద్రమోహన్ల ద్వారా పర్యవేక్షించారు. విద్యుత్ శాఖ డీఈ హుస్సేన్‌నాయక్ చర్యలు చేపట్టారు.



స్టేషన్‌ఘన్‌పూర్ : ఈవీఎంలను స్ట్రాంగ్‌రూంకు తీసుకెళ్తున్న సిబ్బంది



జఫర్‌గఢ్: తిడుగులో ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు

### జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: మండలంలోని 23 గ్రామాల పరిధిలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతగా ముగిసింది. మండలంలోని 23 గ్రామాల పరిధిలో 41 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 89.39 శాతం పోలింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. మండలంలో ఆయా గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ ప్రారంభమైన కొద్ది సేపటికే మండలంలోని సాగరం 259వ బూత్‌లో గంట పాటు ఈవీఎం మొరాయించడంతో అధికారులు మరో ఈవీఎంను ఏర్పాటు చేశారు. మండల కేంద్రమైన జఫర్‌గఢ్‌లోని 251 పోలింగ్ కేంద్రంలో సాయంత్రం 3.30 గంటలకు ఈవీఎం 30 నిమిషాల పాటు ఈవీఎం పని చేయక పోవడంతో అధికారులు స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి ఈవీఎంను తెప్పించి అమర్చడంతో పోలింగ్ యధావిధిగా సాగింది. మండలంలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన జఫర్‌గఢ్, తమ్మడపల్లి(జీ), గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సెంట్రల్ పారీ మిలిటరీ ఫోర్స్ 25 మందిని, ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలు, సివిల్ పోలీసులు బందోబస్తు నిర్వహించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీల్ చైర్లను, ఆటోలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆరోగ్య వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఓపీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నట్లు తెలిపారు. మండలంలోని తమ్మడపల్లి(ఐ) గ్రామంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, మండలంలోని తిమ్మంపేటలో జడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబీ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

### రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన ఎమ్మెల్యే ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 36 గ్రామ పంచాయతీలు ఉండగా మండలంలోని ఓటర్ల సంఖ్య పురుషులు 21657, మహిళలు 21681 మొత్తం ఓటర్లు సంఖ్య 43,338 ఉన్నారు. మండలంలోని కంచనపల్లిలో ఈవీఎం సుమారు అర్ధ గంట మోరాయించడంతో అంతరాయం ఏర్పడింది. మండలంలోని కిలాషాపురంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల లక్ష్మయ్య దంపతులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తం మండలంలో 85.83 శాతం ఓట్లు పోలైన్నట్లు అధికారులు తెలిపారు. దీనిలో ఓటు వినియోగించుకున్న పురుషులు 18715, మహిళలు 18482, మొత్తం ఓటు వినియోగించుకున్న వారి సంఖ్య 37,197 మంది.

### నాగారంలో..

లింగాలఘనపురం: నాగారం గ్రా మంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. మ ధ్యాహ్నం ఒక్కసారిగా ఓటర్లు రావడంతో పోలింగ్ మందకొడిగా కొనసాగుతోంది. ఆ గ్రామంలో 1094 ఓటర్లుండగా 1010 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిర్ణీత గడువులోగా పోలింగ్ కేంద్రం ఆవరణలోకి వచ్చిన వారందరికీ అధికారులు అవకాశం కల్పించారు. ఎస్సై ప్రవీణ్‌తో సహా మరో ముగ్గురు ఎస్సై లు శాంతి భద్రతలను పర్యవేక్షించారు.



జఫర్‌గఢ్ : పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న మండల ఎన్నికల అధికారి ఆంజనేయులు



స్టేషన్ ఘన్‌పూర్ : పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు